


# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం ఫిబ్రవరి 05 , 2024 4 పేజీలు


## ఉప ముఖ్యమంత్రి ని కలిసిన మాల మహానాడు నాయకులు

**-జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి**

**-రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి4, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకముగా కలిసి ఏబిసిడి వర్గీకరణ విషయమై సుదీర్ఘంగా చర్చించిన మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్,జాతీయఉపాధ్యక్షుడు పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోగాల కృష్ణయ్య కుమార్, మహేందర్, అమర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు లబ్ధి పొందేలా ప్రభుత్వ పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, తద్వారా ప్రతి రైతు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ, నాబార్డ్ సంస్థ అదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల రైతు అవగాహన సదస్సు, ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. రమేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఉదయ్ కుమార్, హాజీపూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు గోనె



శ్యాంసుందర్ రావు, శంకర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి రైతుకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తరువాయి...2లో

# గవర్నమెంట్ రాలే అనకండి నాకు బాదేస్తుంది...ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవచ్చు మన బోథ్ లో మన ప్రభుత్వమే నడుస్తుంది**

**- బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కంగారు పడకండి కంగారు పెట్టకండి జోష్‌గా ఉండండి**

**- మహనీయులు అంబేద్కర్ మహాత్మా గాంధీ ఎలాగో తెలంగాణకు కెసిఆర్ అలాగే**

**తలమడుగు,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్**

వృద్ధులు పింఛన్ కోసం రైతులు రైతుబంధు వెయ్యని ప్రభుత్వం త్వరలోనే కూలిపోవడం ఖాయమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ రైతు వేదికలో ఆ గ్రామం ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వారి వారి గ్రామాలలో నిర్వహించాలని వారిని ఒకే వేదికపై గ్రామస్తులు శాలవాలతో సత్కరించి కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఫోటోలు మెమొంటోగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ పదవిపోయిందని బాధ లేదు మా గ్రామాలకు మా ప్రజల అండకు మా భుజాలను వేసి అభివృద్ధి పథంలో నడిపామని గర్విస్తున్నామని అన్నారు. సర్పంచ్ గా ఉన్నప్పుడు కొన్ని




పనులు చేయడం జరిగింది వాటికి బిల్లులు త్వరలో మంజూరు చేపించేటట్టు ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ పదవికే వీడ్కోలు మీ సేవకు కాదు మీ మీ గ్రామంలో మరింత సేవలందించి మీ ప్రజలకు తోడుగా ఉండాలని కోరారు. మీ బిల్లుల కోసం ఎక్కడి వరకైనా వెళ్తానని అదేవిధంగా నాతో ఉన్న నాయకులను వచ్చే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో నా ఆస్తులు అమ్మయినా సరే మిమ్మల్ని గెలిపించుకుంటానని దిమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం రాకపోవచ్చు బోథ్‌లో తరువాయి...2లో

# ప్రభుత్వం మారిన సింగరేణి లో రాజకీయ జోక్యం మారలేదు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తలదన్నేలా సింగరేణిలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ జోక్యం ఉందన్నీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరభద్రయ,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల్లో గెల్పొందిన తమ యూనియన్‌కి గుర్తింపు సంఘంగా ఇప్పటిక గుర్తింపు పత్రాన్ని ఇవ్వకుండా యాజమాన్యం కాలాయపన చేస్తుంది అని,యాక్టింగ్ కేటగిరీలో అండర్ గ్రౌండులో పనిచేసే కొంత మంది యూనియన్ల నాయకులకు సర్ఫేస్‌లో పని కల్పిస్తూ ఉందని,సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వార ఉద్యోగం పొందిన కార్మికుల పిల్లలకు,అంతర్గత నియామకాల ద్వార పదోన్నతి పొందిన,ఒకరోజు విధులు నిర్వర్తించి అర్ధాంతరంగా నిలిపివేసిన 147 మంది జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు యాజమాన్యం హైదరాబాద్ ఆఫీసులో వారి నియామకం పత్రాలు ఇచ్చుటకు ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం నియామక పత్రాలు వారి ప్రభుత్వంలోనే ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని గతంలో నియామక పత్రాలు అందజేయాలంటే ఆయా గనులలో లేదా డిపార్ట్మెంట్లలో యాజమాన్యమే జిఎం కార్యాలయాలలో నియామక పత్రాలు అందించే సంస్కృతిని ఇప్పుడున్న ప్రభుత్వం, హైదరాబాదులో ఇచ్చుటకు ప్రయత్నాలు చేస్తున్నాయని దీని ద్వారా అంతర్గత అభ్యర్థులు హైదరాబాద్ కి వెళ్లి నియామక పత్రాలు తీసుకోవాలంటే రెండు మూడు మాస్టర్లు నష్టపోతారని, దీనివలన ఆర్థికంగా కూడా భారం అవుతుందని అలా నియామక పత్రాలు అక్కడే ఇస్తే ఉద్యోగస్తులకు మాస్టర్లు కట్టించి టీఏ,డీఏలు ఇవ్వాలని అన్నారు. ఇప్పటికైనా ఎక్కడ ఉన్న అభ్యర్థులకు అక్కడే నియామక పత్రాలు అందించేలా యాజమాన్యం చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, నాయకులు అఫ్రోజ్ ఖాన్, నగేష్, సంఘం సదానందం,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు లబ్ధి పొందేలా ప్రభుత్వ పథకాల అమలు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరవాయి...

సమీకృత, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో సమాజ శ్రేయస్సుకి రైతులు కృషి చేయాలని తెలిపారు. పంట విక్రయించేందుకు మార్కెటింగ్ వ్యవస్థలో ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ప్రవేశపెట్టిన అన్ని పథకాలు, వాటి ద్వారా కలిగే లాభాలు, పథకాలను పొందే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేస్తామని తెలిపారు. పంట సంబంధిత రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని బ్యాంకర్లను ఆదేశించారు. రైతులు సమీకృత వ్యవసాయ పద్ధతిలో ఒకే పంటపై ఆధారపడకుండా ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమ, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకం ద్వారా ఆదాయం పొందే విధంగా దృష్టి సారించాలని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి మట్టిలో ఆర్గానిక్ కార్బన్ పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతు కుటుంబం 2 పశువులు, 20 మేకల ద్వారా స్వచ్ఛమైన పాలు, పంట సాగుకు అవసరమైన ఎరువును పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ, విస్తరణ అధికారుల సూచనలు పాటించి పంట సాగు చేసి అధిక దిగుబడి పొందాలని అన్నారు. బ్యాంకుల ద్వారా రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ అందించడం జరుగుతుందని, గొర్రెలు, మేకలు, చేపలు, కోళ్ల పెంపకం, రైస్ మిల్లులు, పత్తి మిల్లులు, గోదాములు, కోల్డ్ స్టోరేజ్ తదితర రుణాలు అందించడం జరుగుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి రుణ పరిమితిని పెంచి రుణం పొందవచ్చని తెలిపారు. పంట రుణం తీసుకునే సమయంలో 230 రూపాయలు చెల్లించి రైతుకి భీమా పొందడం ద్వారా మృతి చెందితే 2 లక్షల రూపాయల పరిహారం పొందవచ్చని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూత అందించడం ద్వారా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మిద్దె తోటల పెంపకం ద్వారా స్వచ్ఛమైన, సహజమైన, ఆరోగ్యకరమైన కూరగాయలను పొందవచ్చని, ఆ దిశగా రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని, రైతులకు అధికార యంత్రాంగం నుండి పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రుణ ప్రక్రియలో బ్యాంకులకు వచ్చే రైతులతో అధికారులు మర్యాదగా ప్రవర్తించి వారి ఇబ్బందులను తొలగించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రతిరోజు మనం వినియోగించే కూరగాయలను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోకుండా ఇక్కడే పండించి లబ్ధి పొందేలా రైతులు కూరగాయల పంట సాగు చేయాలని అన్నారు. రైతు



ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాలని, రాజకీయాలకు అతీతంగా మంచిర్యాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారి వ్యవస్థను తొలగించి కొనుగోలు కేంద్రాల ద్వారా ఎలాంటి కొరత లేకుండా రైతులకు పూర్తి సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అధికార యంత్రాంగం సహకారంతో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా హాజీపూర్, లక్షెట్టిపేట మండలాలలోని గ్రామాలకు సాగునీరు అందించేందుకు కార్యచరణ రూపొందించి దశలవారీగా సాగు నీటిని అందించడం జరుగుతుందని అన్నారు. రైతులు సాధారణ పంటలతో పాటు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అపర్ణ రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, కృషి విజ్ఞాన కేంద్రం అధికారి శివకృష్ణ, ప్రధానమంత్రి అవార్డు గ్రహీత మల్లికార్జున్ రెడ్డి, నా బార్డు అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నమెంట్ రాలే అనకండి నాకు బాదేస్తుంది...ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవచ్చు మన బోథ్ లో మన ప్రభుత్వమే నడుస్తుంది...
- బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కంగారు పడకండి కంగారు పెట్టకండి జోష్ గా ఉండండి
- మహనీయులు అంబేద్కర్ మహాత్మా గాంధీ ఎలాగో తెలంగాణకు కెసిఆర్ అలాగే

మొదటి పేజీ తరువాయి...



ప్రభుత్వమే నడుస్తుంది కంగారు పడకండి. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఈ మండలంలో అతిరథ మహాశయులు ఉన్నారనీ మన పార్టీకి ఇక్కడ ఓట్లు తక్కువ పడతాయని అనుకున్నారు ఇక్కడి ప్రజలు మనకే గెలుపుని అందించారని వాళ్ళ మాటలకే పరిమితం వాళ్ల ముందు మనం జోష్ గా తిరగాలి డీలపడకండి. గతంలో ఈ మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండేవి ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వం రాగానే 28 గ్రామపంచాయతీలు చేసి ఆదివాసి గ్రామాల్లో వారిని సర్పంచులుగా చేసి వాళ్ల రాజ్యాన్ని వాళ్లే పరిపాలించుకునేటట్టు చేసిన దేవుడు మన కేసీఆర్ అని అన్నారు. మహనీయులు అంబేద్కర్ మహాత్మా గాంధీ ఎలాగో తెలంగాణకు కెసిఆర్ అలాగే అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఎక్కువ మాట్లాడుతున్నారు ఎక్కువ మాట్లాడుతున్నాడు అంటే త్వరలో సీఎం పదవి నుంచి వెళ్లిపోతాడనీ భయంతోనే ఎక్కువ మాట్లాడుతున్నారని కొన్ని రోజుల్లో సీఎం నుంచి తప్పుకోవడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్ కిరణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి కేదారేశ్వర రెడ్డి అబ్దుల్లా తిరుమల గౌడ్ కృష్ణారెడ్డి ప్రకాష్ గంగాధర్ అభిరామ్ రెడ్డి రంజిత్ రెడ్డి గజానంద్ పోచ్చన్న రమేష్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా పూదరి తిరుపతి, అధ్యక్షులుగా ఆయిండ్ల భీమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూసాని దేవేందర్ వర్మ, కోశాధికారిగా భోజన్న, ఉపాధ్యక్షులుగా రాజు వర్మ, వేణు, సంయుక్త కార్యదర్శిగా కిషోర్, సలహా సభ్యులుగా మదన్మోహన్, సురేష్, శ్రీనివాస్, గంగయ్య తదితరులు ఎంపికయ్యారు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.




# సోన్‌లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సోన్,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్:**

అక్షరాలు నేర్పిన గురువులను మరిచిపోవద్దన్న సదుద్దేశంతో తమ గురువులను ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటారు. సోన్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2002-2003లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. అప్పట్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఎక్కడెక్కడో నుండి వచ్చి జ్ఞాపకాలు నెమరువేసుకొన్నారు సమాజంలో ఒక స్థాయిలో బతకడానికి కృషి చేసినఅప్పటి ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. పాఠశాలలో అప్పుడున్న ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కొనియాడారు. శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడు, సాహిత్య జ్ఞానంతో పాటు, తన అనుభవ స్ఫూర్తిని విద్యార్థులు మాట్లాడుతుంటే గురువులు సంతోషపడ్డారు. అప్పట్లో ఉపాధ్యాయులతో, విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. విద్యార్థులు తాము చదువుకొన్న సంగతులు పలు అంశాలు ప్రస్తావించారు. గురువులు తమ సందేశాలు ఇచ్చారు. గురువులను ఘనంగా సత్కరించారు. అప్పటి అనుభూతులు అనుభవాలు పంచుకొన్నారు. రెండు దశాబ్దాల తరువాత కలుసుకొన్న పూర్వ విద్యార్థులు ఆనందానుబూతిని పొందారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
సోమవారం, 05 ఫిబ్రవరి 2024

# తలమడుగులో రాజకీయ రగడ ఆగేనా కొనసాగేనా..?

- రాష్ట్రంలో కాంగ్రెస్ కావచ్చు బోథ్ లో మన బిఆర్ఎస్ ప్రభుత్వమే
- అతిరథ మహాశయులున్న ఈ మండలంలో ఉన్న ఎమ్మెల్యే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు మనకే
- రానున్న ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు వరించినో ఎవరు గెలిచానో




**తలమడుగు,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికలకు ముందు ఎన్నో శబదాలు ఎన్నో మాటలు ఎన్నో పంచాయితీలు కొన్నిటికి శాసనసభ ఎన్నికలు స్వస్తిపలకగా మరికొన్నింటికి రానున్న పార్లమెంట్ మరియు స్థానికేతర ఎన్నికల్లో ముగిస్తారో లేదో అలాగే ముందుకు తీసుకెళ్తారో లేదో చూడాల్సిందే. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనిల్ జాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరోసారి అనిల్ జాదవ్ ఆయన స్టైల్ లో స్వాగ్ చూయిస్తూ ఇతర పార్టీ నాయకులపై మాటల యుద్ధాన్ని ఓ దండయాత్రల మోగించేశారు. అందరూ అనుకున్నారు తలమడుగు మండలంలో మనకు ఓట్లు పడవు అన్నారు కానీ ఏమాత్రం లెక్కచేయకుండా మూడున్నర వేల మెజారిటీని ఇచ్చారంటే మజాక్ కాదు అపోజిషన్ లో అతిరథ మహాశయులున్న ఇంత రావడం మన నాయకులు కార్యకర్తలు కష్టమేనని వారిని ఎప్పటికీ నేను నా భుజాలపై మోస్తూనే ఉంటానని మనకు తోడుగా పెద్దదిక్కుగా మాజీ మంత్రి గొడం నాగేష్ లాంటి నాయకులు ఎప్పుడు తోడుగా వల సలహాలు సూచనలు వాళ్ళ బలం మనకుంటుందని ధైర్యం ఇచ్చారు. మన ప్రభుత్వం వస్తే బరంపురం మండలం చేద్దామనుకున్నాం కానీ మన ప్రభుత్వం రాలేదు. ప్రతిసారి గవర్నమెంట్ రాలేదు అనకండి నాకు బాధేస్తుంది.ముఖ్యమంత్రి వచ్చి ఇక్కడ పనులు చేయడు ఇక్కడ అభివృద్ధి చేసేది మనమే నియోజకవర్గానికి బాస్ మనమే ఒక్క సీఎం మనోడు కాలేదని అధైర్య పడకండి ఎమ్మెల్యే మనోడే అని ధైర్యంగా ఉండి కష్టం వస్తే ఒక్క విజిల్ వేస్తే చాలు మీ కళ్ళ ముందు వాలిపోతా.మీరు కంగారు పడకండి రానున్న స్థానిక సంస్థల్లో నా ఆస్తులు అమ్మి అయిన మిమ్మల్ని గెలిపించుకుంటా. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కోల్పోవడంతో బాధల్లో ఉన్న నాయకులకు కార్యకర్తలకు ఈ సభలో ఆయన మాటలు బూస్ట్ అందించేసాయి మరి ఈ పోస్టును నాయకులు కార్యకర్తలు సరిగ్గా వాడుకుంటారో ఇదే పార్టీలో కార్యకర్తలు నాయకులు కొనసాగుతారా లేదా ఇంత ధైర్యాన్ని ఇచ్చిన నాయకుడి వెంట ఉంటారో లేదో. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు బోథ్ లో మన ప్రభుత్వమే ధైర్యంగా ఉండండి అంటూ అధికార పార్టీపై మండల అపోజిషన్ నాయకులపై మంట రాజేశారు. ఇలాంటి ఎన్నో సవాళ్లు విసిరారు వీటికి అరికర పార్టీ ఏమైనా స్వీకరిస్తుందా లేదా ఇక్కడితోని వదిలేస్తుందా. రాష్ట్రం వాళ్లదైనా నియోజకవర్గం మాదే అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇండైరెక్టుగానే సవాల్ ఇన్ డైరెక్ట్ ఏంటి డైరెక్ట్ గానే విసిరారు అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ నాయకుల హవా నియోజకవర్గంలో సాగదా తాగనివ్వరా సాగుతుందా. రాజకీయయుద్ధంగా చూడకుండా నియోజకవర్గం అధికార ప్రతిపక్ష



పార్టీలు కలిసి నియోజకవర్గం పలువురు వాపోతున్నారు.


# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి

**తలమడుగు,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్**

క్రికెట్ స్టైలిష్ అండ్ ఫిట్నెస్ గేమ్ అని జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని దహేగావ్ గ్రామంలో గల జూనియర్ యువసేన యూత్ సొసైటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించగా దీన్ని ఆదివారం రోజు జడ్పిటిసి చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా గ్రౌండ్లో జడ్పిటిసి దిగి క్రికెట్ బ్యాట్ను పట్టుకొని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రికెట్ అందమైన గేమని 11మంది యూనిట్ తో ఆడి వారు ఉన్న జట్టును గెలిపించడానికి ఎంతైతే కష్టపడతారో జీవితంలో కూడా ప్రతి ఒక్కరు చేదోడు వాదోడుగా ఉంటూ అందరి సహకారంతో కలిసి మెలిసి ఉండాలని ఈ క్రికెట్ అట చూపిస్తుందని అన్నారు. అదేవిధంగా మొదటి మ్యాచ్ ఆడుతున్న క్రీడాకారుల చేతుల్లో చేతులు కలిపి ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, నాయకులు వెంకన్న యూత్ సభ్యులు దిలీప్ సచిన్, వినోద్, కైలాస్, శ్రీకాంత్, ఆకాష్, బింరవు, అరవింద్, అశోక్, అజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# అత్యవసర పరిస్థితిలో ప్లేట్లెట్స్ దానం చేసిన ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్




**భైంసా,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని జిడిఆర్ హాస్పిటల్లో హిమబిందు అనే పేషంట్ కు ప్లేట్లెట్స్ తక్కువ అయ్యాయి.వెంటనే ఆసుపత్రి సిబ్బంది సురేష్ బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ కు సమాచారం అందించారు.ఈ విషయం తెలుసుకున్న ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ జీవన్ ధార రక్తనిధి కేంద్రానికి వచ్చి ప్లేట్లెట్స్ దానం చేశారు. ఇప్పటివరకు ఆయన 14 సార్లు రక్తదానం చేయడం జరిగిందని రక్తనిధి సిబ్బంది తెలియజేశారు.అనంతరం ఆయనను రోగి బంధువులు,ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో మారుతి, మహదేవ్,శంకర్,సురేశ్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గోపి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో కాకా వెంకటస్వామి స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**-క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి 4, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏఎంసి 2 క్రీడా మైదానంలో కాకా వెంకటస్వామి స్మారకార్థం పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణ, కాకా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే, వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ కార్కురి రాంచందర్,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి. తదుపరి ప్లేయర్స్ ని పరిచయం చేసుకుని బ్యాటింగ్, బౌలింగ్ చేసిన ఎమ్మెల్యేలు వినోద్, వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ యువనేత గడ్డం వంశీకృష్ణ, కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువకులు, మరియు ప్రజలు బారి సంఖ్యలో హాజరై విజయవంతం చేయడం జరిగింది.



## పార్లమెంట్ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




**భైంసా,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పార్లమెంట్,నిర్మల్ లో జరిగిన కోర్ కమిటీ సమావేశ కార్యక్రమంలో ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘటన మంత్రి చంద్రశేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అదిలాబాద్ గడ్డపై అత్యధిక మెజారిటీతో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఇందులో బిజెపి ఎమ్మెల్యేలు,పార్టీ నేతలు,అధ్యక్షులు, ఇన్చార్జులు,పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన పార్డి(బి) గ్రామ సర్పంచ్ కు ఘనంగా సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామ సర్పంచ్ గా ఇటీవల పదవి విరమణ పొందిన పొందిన తూము రాజేశ్వర్ ను కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్డి(బి) గ్రామానికి 5 సంవత్సరాల పాటు చేసిన ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తప్పిన పెను ప్రమాదం

**చింతలమానెపల్లి ,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని గూడెం నుండి కాగజ్నగర్ మీదుగా ఆసిఫాబాద్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నెంబర్ ఏపీ 29 జెడ్, 2076 నెంబర్ గల బస్ స్టీరింగ్ కర్జవెల్లి - చింతలమానేపల్లి గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఒకసారిగా విరిగిపోవడంతో బస్సు అదుపుతప్పి ఒక్కసారిగా రోడ్డు పక్కకు దిగింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందినప్పటికీ డ్రైవర్ చాకచక్యంతో బస్సు అక్కడే నిలిపివేయడంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా గత కొన్ని రోజుల నుండి మారుమూల ప్రాంతాలకు రేకుల డబ్బాలను పోల్చిన ఆర్టీసీ బస్సులను పంపిస్తున్నారని పాత డొక్కు బస్సులను పంపించడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాలకు చెందిన ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిభా బాల సరస్వతి పురస్కారం అవార్డు అందుకున్న తుమ్మల శాన్విత

**నస్పూర్,ఫిబ్రవరి04,సూర్య మేజర్ న్యూస్**

జూనియర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇంటర్నేషనల్ మంచిర్యాల అధ్వర్యంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ కాలనీలోని నరసయ్య భవన్‌లో నీర్వహించిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో జే.సీ.ఐ. జోన్




ప్రెసిడెంట్ గోవింద కానకని. జిల్లా ప్రెసిడెంట్ డా.అరుముల్ల రాజు,ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డా. వెంకటేష్‌ల చేతుల మీదుగా ఆదివారం సాంస్కృతిక విభాగంలో “బాల సరస్వతి పురస్కారం అవార్డు అందుకోవడం జరిగింది. కాగా శాన్విత గతంలో కూడా అనేక రాష్ట్ర స్థాయిసాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్ని అనేక రాష్ట్ర స్థాయి అవార్డ్స్ పొందడం జరిగింది. శాన్విత కు అవార్డ్ రావడం పట్ల పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియ జేశారు.



# ఆదివాసులను విస్మరించిన ముఖ్యమంత్రి

- కేస్లాపూర్ నాగోబా ఆదివాసుల ఆరాధ్యదైవం
- ఇంద్రవెల్లి పోరుగడ్డ ఆదివాసులది



**బోథ్ ,ఫిబ్రవరి 04,సూర్య మేజర్ న్యూస్**

కేస్లాపూర్ నాగోబా ఆదివాసుల ఆరాధ్యదైవం ఇంద్రవెల్లి పోరుగడ్డ ఆదివాసులది అని అలాంటి పరిసరాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి కి ఆదివాసులు, వారి సమస్యలు గుర్తుకు రాలేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావుఅన్నారు.వివరాల్లోకి వెళ్తే ఈ నెల 2-02-2024 శుక్రవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపర్యటనలో బాగంగా కేస్లాపూర్ నాగోబా దేవస్థానం, అమరవీరుల స్తూపం, ఇంద్రవెల్లి పర్యాటంచారు. ఈ పర్యటన కేవలం రాజకీయ స్వలాభం కోసం మాత్రమే అని,ఈ పర్యటన వల్ల ఆదివాసులకు కలిగేలాభం ఏమి లేదని ఆరోపించారు.ఆదివాసి ప్రజాల ఆరధ్య దైవం కేస్లాపూర్ నాగోబా సన్నిధిలో సి.ఎం రేవంత్ రెడ్డి వచ్చి కనీసం ఆదివాసీ సమస్యల మీద మాట్లాడకపోవడం, తుడుం దెబ్బ రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు వివిధ సంఘాల పెద్దలు ఎస్. పి అనుమతి తో కలవడానికి ఉదయం నుంచి వేచి చూసిన ఆఖరికి నిరాశే ఎదురైందని,ఆదివాసీ సమస్యలు వినేందుకు కనీసం 5 నిమిషాలు కూడా ముఖ్యమంత్రి కేటాయించకపోవడం పై ఆదివాసీ ప్రజలు తీవ్రంగా అసంతృప్తి చెందరని,ఇది ముమ్మాటికీ పార్లమెంట్ ఎన్నికల డ్రామా మాత్రమే అని,దీన్ని ఆదివాసీ ప్రజలు గ్రహించారు అని అన్నారు. ఆదివాసుల సమస్యలపై ముఖ్యమంత్రి వైఖరి ఏమిటో తెలియచేయాలనీ డిమాండ్ చేస్తున్నాం,లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు . ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు,తుడుం దెబ్బ జిల్లా సలహాదారులు పంద్రం శంకర్, ఉట్నూర్ ఎంపీపీ పంద్రం జైవంత్ రావు,బోథ్ డివిజన్ ఉపాధ్యక్షులు కుర్మే రాజన్న, తుడుం దెబ్బ బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావు,ఉపాధ్యక్షులు మంగ్రపు మహేష్,కార్యదర్శి నల్లాల శ్రీకాంత్, తొడసం గోపాల్, ఆత్రం మోహన్, కృష్ణ వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 04, సూర్య మేజర్ న్యూస్**

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ గద్దరాడిలోని ఎంఆర్ గార్డెన్లో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం, ఆత్మీయ సమ్మేళనం, నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం నిర్వహించారు. ముందుగా పద్మశాలి సంక్షేమ సంఘం జెండాను మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గాదె బాపు జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వివేక్ వెంకటస్వామి వాసిరెడ్డి సీతారామయ్యలు జ్యోతి ప్రజ్వలన చేశారు. పద్మశాలి కుల దైవమైన మార్కండేయ చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు వనం సత్యనారాయణ స్టీరింగ్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నమస్కరించారు.ఈ సందర్భంగా చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,ఏ ఐ టియు సి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యలు మాట్లాడుతూ పద్మశాలి సంఘం వారు కోరినట్లు మంచిర్యాల జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పరిశీలించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పద్మశాలి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ కొరకు మార్కండేయ గుడి కొరకు స్థలాన్ని అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేక్ వెంకటస్వామి తనయులు వంశీకృష్ణ ,పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆడిపు తిరుపతి, స్టీరింగ్ కమిటీ సభ్యులు బోద్దుల మల్లేష్, బూర సారంగపాణి, ఇప్పకాయల లింగయ్య, సంఘ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

